# పత్రికా ప్రకటన

తేది.28.07.2017.

## మోటారు సైకిల్‌ను దొంగిలించిన ఇద్దరు నిందితుల అరెస్ట్

*మోటారు సైకిల్ స్వాధీనం*

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.28.07.2017న సి.సి.యస్. పోలీసులు సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఫ్లైఓవర్ వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా అటుగా మోటారు సైకిల్‌పై వస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులను గమనించి పారిపోయేందుకు ప్రయత్నించగా వారిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో ఇద్దరు స్నేహితులు వీరిలో ఒక వ్యక్తి జువైనల్ వీరిద్దరు కలసి రాత్రి సమయంలో తిరుగుతూ చిన్న చిన్న చిల్లర దొంగతనాలు చేస్తు మద్యం సేవించి పడిపోయిన వారి జేబులో డబ్బులు, సెల్‌ఫోన్‌లు దొంగిలించడం చేసేవారు. అదే క్రమంలో జులై నెలలో అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సింగ్ నగర్, గంగానమ్మ గుడి, మసీదు దగ్గరలో ఒక ఇంటి ముందు పెట్టిన ఒక మోటారు బైక్‌ను మారు తాళాలతో దొంగిలించినట్లు వెల్లడి కావడంతో వీరిని అదుపులోకి తీసుకుని మోటారు సైకిల్ స్వాధీనం చేసుకోవడం జరిగింది.

అజిత్ సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి సింగ్ నగర్‌కు చెందిన ఉప్పగళ్ళ సాయి మహేష్ (20) 7వ తరగతి వరకు చదువుకున్నాడు. చదువు మనివేసి అదేప్రాంతానికి చెందిన తన స్నేహితుడు 16 సంవత్సరాల జువైనల్‌తో కలసి మద్యం ఇతర చెడు వ్యసనాలకు అలవాటు పడి రాత్రి సమయంలో తిరుగుతూమద్యం సేవించి పడిపోయిన వారి జేబులో డబ్బులు, సెల్‌ఫోన్‌లు దొంగిలించడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో ఇద్దరు కలసి మారు తాళాలతో మోటారు సైకిళ్ళు దొంగిలించడం ద్వారా సులబంగా డబ్బు సంపాదించి జల్సాలు చేయాలనుకుని 2017 సం॥లో జులై నెలలో అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి మసీదు దగ్గరలో ఒక ఇంటి ముందు పెట్టిన మోటారు బైక్‌ను మారు తాళాలతో దొంగిలించడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.28.07.2017న సి.సి.యస్. పోలీసులు సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఫ్లైఓవర్ వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా అటుగా మోటారు సైకిల్‌పై వస్తున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులను గమనించి పారిపోయేందుకు ప్రయత్నించగా వారిని అదుపులోకి తీసుకుని, వారి వద్దనుండి మోటారు బైక్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --